# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి... అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 ఆ సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని ఆదాపు కలెక్టర్ పేరు కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భరోసాగా నిలిచిన "ఎమ్మెల్యే తెల్లం"

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్మగూడెం:



దుమ్మగూడెం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలోని ఇద్దరు నిరుపేదలకు%ళి%మిడియం రాజేష్-మిడియం సవిత%రి% సంబంధించిన గడ్డిళ్ళు ప్రమాదవశాత్తు పూర్తిగా ధ్వంసమై సర్వమూ కోల్పోయి కట్టుబట్టలతో అభాగ్యులగా నిలిచిన సంఘటన చోటుచేసుకొనగా....విషయం తెలుసుకున్న ప్రజానాయకులు ఎమ్మెల్యే నియోజకవర్గ "పరిధిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ" వారి సహకారంతో సదురు భాదితులకు తక్షణసాయంగా అవసరపడేఇంటిసామాగ్రి, నిత్యవసర సరుకులు కొంత నగదు ను అందిస్తూ...త్వరలోనే మంజూరుకానున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకాశం కల్పిస్తామని చెబుతూ మానవత్వానికి ప్రతీకగా సేవాదాతృత్వం చాటుకున్న స్థానిక శాసనసభ్యులు ప్రజాసేవకులు తెల్లం వెంకటరావు. ఈ కార్యక్రమంలోఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి గారు సూర్యనారాయణ గారు, నాగేశ్వరరావు గారు-దుమ్మగూడెం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య గారు-కాంగ్రెస్ పార్టీ నాయకులు-కార్యకర్తలు-లచ్చిగూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీ.జే.ఎం.యు రాష్ట్ర స్థాయి సమావేశం విజయవంతం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో చుంచుపల్లి మండలంలోని అమరజీవి కామ్రేడ్ చంద్ర సత్యనారాయణ సీతా మనోహర మెమోరియల్ సిపిఐ మీటింగ్ హాల్లో జరిగిన జరిగిన జర్నలిస్ట్ మీడియా యూనియన్ సమావేశం.రాష్ట్ర అధ్యక్షులు ఐ.ప్రభాకర్ తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఎన్. యు.జె.ఐ.అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు రాజ్ బిహారీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జీవిత బీమా అక్రిడేషన్ కార్డు లు ఇళ్ల స్థలాలు జర్నలిస్టులపై అక్రమ కేసుల పై సానుకూలంగా వున్న ఆయన టి.జే.ఏం.యూ కి నేషనల్ యూనియన్ ఎన్.యూ.జే.ఐ అనుబంధంగా ఇప్పటి నుండి తెలంగాణా కి మద్దతుగా వుంటుందని అయన ప్రసంగించినారు.ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు పొన్నం రాజ్ మాట్లాడుతూ పాత్రికేయులందరూ ఐక్యంగా ఉండాలని కలిసి కట్టుగా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ జనరల్ సెక్రెటరీ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీజేఎంయు బలంగా రాష్ట్రవ్యాప్తంగా తయారు చేయాలని వారు పిలుపునిచ్చారు.సమావేశంలో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన అధ్యక్షులు కురుపెల్లి శంకర్ మాట్లాడుతూ దేశం లో 22 రాష్ట్రాలకు అనుబంధంగా పని చేయుచున్న ఎన్ యు.జె.ఐ.సంస్థ తో టీ.జే.ఎం.యు కలిసి పనిచేస్తుందని రాబోవు రోజుల్లో టీజే ఎంయు యూనియన్ మరింత ముందుకు పోయి విలేకరుల సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోటీజేఎంయు జిల్లా అధ్యక్షుడు కురుపల్లి శంకర్ జిల్లా ఉపాధ్యక్షుడు కత్తి బాలకృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జక్కుల నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల విలేకరులు ముఖ్య పాత్ర పోషించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకునికి పరామర్శ

## కార్యకర్తలకు అండగా ఉంటాం నీలం మధు ముదిరాజ్



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 11ఆదివారం జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి అనారోగ్యం కారణంగా భుజం శస్త్ర చికిత్స చేసుకుని సోలక్పల్లి లోని వారి స్వగృహానికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి పరామర్శించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేశారు శస్త్ర చికిత్స చేసుకుని వచ్చిన శ్రీకాంత్ రెడ్డి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్ రాజు గౌడ్ సత్తన్న శ్రీరామ్ శివరాజ్ మల్లేష్ శ్రీను శ్రీనివాస్ మహేష్ సత్యా నారాయణ వెంకటేశ్ మల్లేష్ రఘు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి, విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి: డి ఐ ఈ ఓ చంద్రకళ

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కే అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 11 : క్రీడలలో విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని డిఐఈఓ చంద్రకళ తెలిపారు. టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జాకారం లో టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో జోనల్ లెవెల్ క్రీడలు ఘనంగా నిర్వ హించారు. టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ములుగు జిల్లా డిసిఓ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు అధ్యక్షతన క్రీడలకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా డిఐఈఓ చంద్రకళ హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో రాణించి సొసైటీకి పేరు సంపాదించాలని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడరంగంలో ముందు ఉంటే ఏ రంగన్నైనా సాధించగలరని ఆమె తెలిపారు. జాకారంలో క్రీడలపట్ల ఘనంగా ఏర్పాట్లు చేయడాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ములుగు ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని స్నేహభావంతో ముందుకు పోవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు పోతే ఉన్నత స్థాయిలో ఉంటారన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి క్రీడాకారులు డి సి ఓ లు, పీఈ డీలు, పీఈ టీ లు అందరు కలిసి ఒలంపిక్ టార్చ్ ని వెలిగించి సంబరాలు జరుపుకున్నారు.కాగా టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాంబయ్య పటేల్, ల ఆధ్వర్యంలో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచినందుకు గాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ములుగు బాలికల గురుకులం విద్యార్థినిలు పాల్గొనీ నృత్యాలు చేయడంతో ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచారు. అతిథులకు మెమోటో ఇచ్చి శాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ లు బిక్షపతి, శ్రీనివాసరావు, యాదగిరి అన్ని గురుకులాల ప్రిన్సిపాల్ లు, వైస్ ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి, సీనియర్ అద్యపకులు సురేష్ బాబు, రామ్ రెడ్డి, పి ఈ డి వెంకట్ రెడ్డి, అన్ని గురుకులాల పీఈ డీలు, పీఈటీలు, జాకారం అధ్యాపక బృందం రామచంద్రం, యాదగిరి, బ్రహ్మచారి, సదయ్య, ఆనంద్, దయానంద, పుల్లయ్య, మమత, రజిని, క్రీడాకారులు గురుకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మండలం లో ధాన్యం కొనుగోళ్లు పర్యవేక్షణ...

## ప్రత్యేక అధికారి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండల పరిధిలోని వరి ధాన్యం కొనుగోళ్లు పర్యవేక్షణ ప్రత్యేక అధికారి పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ మండల లో నీ గుండ్లపల్లి. కనగర్తి. మడక. ఓదెల. నమసనిపల్లె.కోలనూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెంటర్ ఇన్చార్జి లు మరియు అయోస్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. 41 కేజీ ల కంటే ఎక్కువ ధాన్యం తూకం చేయొద్దు అని సూచించారు. గన్నీ సంచులు లారీలు సమన్వయం చేసుకుంటూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఏ ఈ ఓ లు అనిల్, సంధ్య, రాకేష్ సెంటర్ ఇన్చార్జి లు రైతులు



# ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

కంగ్టి, నవంబర్ 11, ప్రజా గొంతుక :-




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ చైర్మన్ ఆనంద్ స్వరూఫ్ శెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ ,ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. అనంతరం పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఎంఏ ఖాదర్ ముఖ్య అతిథులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ స్వరూఫ్ శెట్కార్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలం ఆజాద్ గొప్ప విద్యా వేత్త అనీ ఆయన సేవలను స్మరించుకుంటూ పిల్లలు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలాని కోరారు.అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్ , ఈ పాఠశాలకు తన వంతుగా రూ.20 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు, ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు పాఠశాలకు కూర్చునే నాలుగు సిమెంట్ బెంచీలు బహుమానంగా ఇవ్వడం జరిగింది, వారందరినీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ఏ. ఖాదర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తహెర్ అలీ, ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేశి,యునుస్,యూసుఫ్, ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.